డిస్పోజబుల్ ఉత్పత్తుల తయారితో

# స్వయం ఉపాధి

డా॥ మైనంపాటి శ్రీనివాసరావు

ఎమెస్కో

# విషయ సూచిక


1. డిస్పోజబుల్  బాల్ పెన్నుల అసెంబ్లింగ్ పరిశ్రమ ................................ 19
2. డిస్పోజబుల్ డైరెక్ట్ ఫిల్ బాల్ పెన్ .................................................... 23
3. అల్యూమినియం ఫాయిల్ కంటైనర్స్ తయారీ పరిశ్రమ .......................... 30
4. అల్యూమినియం ఫాయిల్ కంటైనర్స్ తయారీ పరిశ్రమ
(సెమీ ఆటోమెటిక్) ........................................................................ 37
5. పేపర్ న్యాప్కిన్ తయారీ పరిశ్రమ ...................................................... 42
6. పేపర్ గిఫ్ట్ బ్యాగుల తయారీ పరిశ్రమ ............................................... 45
7. శానిటరీ న్యాప్కిన్స్ గృహ పరిశ్రమగా తయారీ ...................................... 48
8. శానిటరీ  నాప్కిన్స్ తయారీ పరిశ్రమ ................................................. 51
9. ''వింగ్స్ లేని శానిటరీ నాప్కిన్స్ తయారీ పరిశ్రమ'' ................................ 54
10. వింగ్స్ కలిగిన శానిటరీ నాప్కిన్స్ తయారీ పరిశ్రమ ............................... 59
11. ప్లాస్టిక్ వాటర్ గ్లాసుల తయారీ పరిశ్రమ............................................ 64
12. ప్లాస్టిక్ డ్రింకింగ్ స్ట్రాల తయారీ పరిశ్రమ............................................. 70
13. 90ml పేపర్ కప్పుల తయారీ పరిశ్రమ.............................................. 77
14. 150ml పేపర్ కప్పుల తయారీ పరిశ్రమ ........................................... 82
15. 250ml పేపర్ గ్లాసులు తయారీ పరిశ్రమ.......................................... 86
16. థర్మోకోల్ డిస్పోజబుల్ ఉత్పత్తుల పరిశ్రమ  ......................................... 90
17. పేపర్ మీల్స్ ప్లేట్ల తయారీ పరిశ్రమ ................................................ 100
18. పేపర్ టిఫిన్ ప్లేట్ల తయారీ పరిశ్రమ ................................................ 104
19. పేపర్ బౌల్స్ (దొన్నెల) తయారీ సెమీ– ఆటోమెటిక్ పరిశ్రమ  .............. 110

20. ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల తయారీ పరిశ్రమ.........................................115
21. బేబి డయాపర్స్ తయారీ పరిశ్రమ ...................................................120
22. నాన్‌వోవెన్ క్యారీ బ్యాగులు తయారీ పరిశ్రమ
(టి–షర్ట్స్/'U' కట్ బ్యాగులు).......................................................127
23. సర్జికల్ ఫేస్ మాస్క్‌ల తయారీ పరిశ్రమ ..........................................132
24. మెడికల్ సిరంజీల తయారీ పరిశ్రమ ...............................................138
25. పెట్ బాటిల్స్ తయారీ పరిశ్రమ........................................................147
26. వేస్ట్ పేపర్ ఎగ్ ట్రేల తయారీ పరిశ్రమ...........................................151
27. నాన్ ఓవెన్ రైస్ బ్యాగుల తయారీ పరిశ్రమ ......................................157
28. ప్లాస్టిక్ గోతాలు/ బ్యాగుల తయారీ పరిశ్రమ.....................................163
29. పండ్లు, పూలు, కూరగాయల
ప్యాకింగ్ బ్యాగుల తయారీ పరిశ్రమ .................................................167
30. పండ్లు, పూలు, కాయగూరల ప్యాకింగ్ బ్యాగుల తయారీ
(సెమీ– ఆటోమెటిక్ పరిశ్రమ).........................................................172
31. ల్యామినేటెడ్ ట్యూబుల తయారీ పరిశ్రమ.........................................176
32. ప్రింటెడ్ ల్యామినేటెడ్ ఫిల్మ్ నుండి ట్యూబుల తయారీ పరిశ్రమ..............183
33. ప్యాకింగ్ ప్లాస్టిక్ గోతాలు / బ్యాగుల తయారీ పరిశ్రమ.......................188
34. ఐస్‌క్రీమ్, పెరుగు, లస్సీ కప్పుల తయారీ పరిశ్రమ ...............................197
35. 20 లీటర్ల వాటర్‌క్యాన్ ప్రీఫామ్స్ తయారీ పరిశ్రమ.............................200
36. పెట్ బాటిల్ ప్రీ– ఫామ్స్ తయారీ పరిశ్రమ
(1 లీ. 2 లీ. పెట్ బాటిల్స్ తయారీ కొరకు) .......................................206
37. ప్యాకింగ్ కవర్ల (పౌంచ్‌లు) తయారీ పరిశ్రమ
(సెంటర్ సీల్ పౌంచ్‌ల తయారీ).....................................................212
38. 50 ఇతర డిస్పోజబుల్ ఉత్పత్తుల తయారీ పరిశ్రమలు
(సంక్షిప్త సమాచారం)..................................................................218

# డిస్పోజబుల్
# బాల్ పెన్నుల అసెంబ్లింగ్ పరిశ్రమ

**దే**శం మొత్తం రాత పరికరాల మార్కెట్ విలువ అయిన ఈ 3000 కోట్లలో బాల్‌పెన్నుల వాటా 72 శాతం. కాగా మొత్తం మార్కెట్‌లో 90శాతం తక్కువ ధర ఉత్పత్తులే అమ్ముడవుతున్నాయి. దేశం మొత్తం జనాభాలో 65 శాతం 35 సం॥లు లోపు వయస్సు వారు వుండటం వలన, విద్యావకాశాలు పెరగటంతో విద్యార్థుల సంఖ్య పెరుగుతుండటంతో వ్రాతపరికరాల మార్కెట్ ప్రతి సంవత్సరం 7 నుండి 10 శాతం వరకు వృద్ధి చెందుతున్నది.

అతి తక్కువ ధరలలో వినియోగదారులకు లభ్యమౌతున్న రాత పరికరాలలో డిస్పోజబుల్ బాల్ పెన్నులు ప్రధానంగా చెప్పవచ్చు. ఈ బాల్‌పెన్నులను డైరెక్ట్ ఫిల్ (డి.యఫ్) బాల్ పెన్నులుగా కూడా పిలుస్తారు. ఈ పెన్నులలో రీఫిల్స్ వేసుకొనే అవకాశం వుండదు. నేరుగా ఇంక్‌ను ప్రధాన గొట్టంలో నింపటం వలన, ఇంక్ పూర్తిగా వినియోగించబడిన తరువాత మరలా రీఫిల్ చేసే వీలులేనందున ఆ పెన్నులు వదలి వేయాల్సిందే. అందువల్లనే ఈ పెన్నులను యూజ్ అండ్ త్రో బాల్ పెన్నులని, డిస్పోజబుల్ బాల్ పెన్నులని పిలుస్తారు.

ఈ యూజ్ అండ్ త్రో బాల్ పెన్నుల అసెంబ్లింగ్ పరిశ్రమను తక్కువ వ్యయంతో ప్రారంభించే అవకాశం వున్నది. ఈ పెన్నులకు గ్రామీణ ప్రాంతాలలో, స్కూల్, కాలేజి విద్యార్థుల సమూహాలలో మంచి డిమాండ్ వున్నది. అందువల్ల పట్టణాలు, నగరాలు, గ్రామాలు అన్న తేడా లేకుండా ఈ యూజ్ అండ్ త్రో బాల్ పెన్నుల వినియోగం గణనీయంగా వృద్ధి చెందుతున్నది.

**తయారీ విధానం :** ఈ పరిశ్రమ ప్రధానంగా వివిధ విడిభాగాలను సేకరించి అసెంబ్లింగ్ చేయటం. బాల్ పెన్ను బ్యారెల్ (గొట్టం), ఎడాప్టెర్ (Adapter), నాజిల్ (Nozzle), క్యాప్, ఇంక్ మరియు ప్యాకింగ్ మెటీరియల్స్ ప్రధానంగా ఈ పరిశ్రమ ముడిపదార్థాలు. యంత్రాల సహాయంతో విడిభాగలను అసెంబ్లింగ్ చేసి, ఇంక్‌ను నింపి, క్యాప్‌ను అమర్చి ప్యాకింగ్ చేసి మార్కెట్‌కు పంపుతారు.

**పరిశ్రమ ఆర్థిక వివరాలు :**

ఉత్పత్తి సామర్థ్యం : రోజుకు ఒక షిఫ్ట్‌లో 38400 పెన్నుల తయారీ అనగా 960000 పెన్నులు నెలకు

అవసరమైన విద్యుత్ : 3 హెచ్.పి.

**స్థిరవ్యయాలు :** **(రూపాయలలో)**

| | | |
|---|---|---|
| 1. | 1000 చ. అ భవనం | – సొంతం – |
| 2. | యంత్రపరికరాలు | |
| | ఎ) ఆటోమెటిక్ ఇంక్‌ఫిల్లింగ్, ఫిట్టింగ్, ప్రింటింగ్, యంత్రం | 3,00,000 |
| | బి) సెంట్రి ఫ్యూజింగ్ యంత్రం | 50,000 |
| | సి) టేబుల్స్, సీలింగ్ పరికరాలు | 50,000 |
| | మొత్తం | 4,00,000 |
| 3. | ప్రారంభం ముందు, ప్రాథమిక వ్యయాలు | 50,000 |
| | మొత్తం స్థిరవ్యయాలు | 4,50,000 |

**నెలవారీ వ్యయాలు :**

1. ముడిపరికరాలు

| **క్రమ సంఖ్య** | **పరికరం** | **పరిమాణం** | **ధర(రూ)** | **మొత్తం** |
|---|---|---|---|---|
| 1. | బ్యారల్ | 4174 కేజీలు | 140.00 | 5,84,360 |
| 2. | ఎడాప్టర్ (Adapter) | 6667గ్రోసులు | 3.00 | 20,000 |
| 3. | ఇంక్ | 370 కేజీలు | 390.00 | 1,44,300 |
| 4. | నాజిల్ | 6667 గ్రోసులు | 30.00 | 2,00,000 |
| 5. | క్యాప్ | 6667 గ్రోసులు | 28.00 | 1,86,676 |
| | | మొత్తం | | 11,35,347 |

| | | |
|---|---|---|
| 2. | ప్యాకింగ్ మెటీరియల్స్ ప్రతిపెన్నుకు 5 పైసలు | 48,000 |
| 3. | విద్యుత్ వ్యయాలు 455 యూనిట్లు రూ.6.00 | 2,730 |
| 4. | వేతనాలు (ఇద్దరికి) | 15,000 |
| 5. | ఇతర నిర్వహణా వ్యయాలు ప్రతి పెన్నుకు 5 పైసలు | 48,000 |
| | **మొత్తం నెలవారీ వ్యయాలు** | **12,49,077** |

50 % సామర్థ్య వినియోగంలో అవసరమయ్యే వర్కింగ్ క్యాపిటల్ :

**మొత్తం పరిశ్రమ వ్యయం :**

| | |
|---|---|
| స్థిరవ్యయాలు | 4,50,000 |
| వర్కింగ్ క్యాపిటల్ | 6,25,000 |
| **మొత్తం** | **10,75,000** |

ఆర్థికవనరులు ఉన్నవారు మొత్తం పెట్టుబడిని సొంతంగా సమకూర్చుకొనవచ్చు. లేదా బ్యాంకుల నుండి దాదాపు రూ. 7లక్షల వరకు రుణంగా పొంది కూడా ప్రారంభించవచ్చు.

**నెలవారీ లాభదాయకత అంచనా (50 శాతం సామర్థ్య వినియోగంపై)**

| | | |
|---|---|---|
| 1. | నెలవారీ అమ్మకాల ఆదాయం.<br>4,80,000 పెన్నులు రూ.1.50 ప్రతి పెన్ను రూ. | 7,20,000 |
| | **మొత్తం ఆదాయం** | **7,20,000** |

**నెలవారీ వ్యయాలు :**

| | | |
|---|---|---|
| 1. | ఉత్పాదక వ్యయాలు | 6,24,539 |
| 2. | తరుగుదల | 5,000 |

| | | |
|---|---|---|
| 3. | పెట్టుబడిపై వడ్డీ 10% ప్రకారం | 8,420 |
| 4. | ప్రాథమిక ప్రారంభం ముందు వ్యయాల రద్దు | 4,167 |
| | **మొత్తం నెలవారీ వ్యయాలు** | **6,42,126** |

లాభం: రూ.7,20.000– రూ. 6,42,126 = రూ. 77,874.00/–

సంవత్సర లభం రూ. 934488/– అమ్మకాలపై 11% లాభం ఉండే అవకాశం ఉన్నది.

**గమనిక :** ఈ ప్రాజెక్టు ప్రొఫైల్‌లోని ఆర్థిక వివరాలు అన్నీ అంచనాలే. వాస్తవంలో హెచ్చు తగ్గులుండగలవని గమనించగలరు.

''గొప్పగొప్ప విజయాలు ఒక్కరోజులో సంభవించవు... దానికి చాలా సమయం. సంయమనం అవసరం''.

❊ ❊ ❊

''ప్రతి సూర్యాస్తమయం వెనుక సూర్యోదయమున్నట్లే
ప్రతి ఓటమి వెనుక విజయమూ ఉంటుంది''